## దైవచింతనతో మానసిక ఆనందం : మంత్రి సబితారెడ్డి



**కందుకూరు, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిదిలోని మీర్ఖాన్‌పేట గ్రామ రామలింగేశ్వర దేవాలయంలో శుక్రవారం జరిగిన సీతారాముల పట్టాబిషేకంలో రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు సీతారాముల కరుణ కటాక్షాల వలన ప్రజలు సుఖసంతోశాలతో అయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగాపండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగించాని దైవసన్నిదిలో కోరుకున్నట్లు తెలిపారు ఈనాదిగా వస్తున్న ఈ సాంప్రదాయాలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచుతాయని మనోదైర్యం, మానసిక ప్రశాంతత లబిస్తుందన్నారు. ఈలాంటి సాంప్రదాయాలను బావితరాలకు అందించాలని దాని వలన సమాజం సన్మార్గంలో పయనిస్తుందన్నారు. ముఖ్య మంత్రి కేసిఅర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాల పునరుద్దరణకు ప్రత్యేక కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అబినందనీయమన్నారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్తానం పాలకవర్గం అద్యక్షులు కాకి నర్సింహ్మముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి సబితారెడ్డి తో పాటు ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, ఎంపిటిసి కాకిరాములు తదితరులను శాలువాలతో సన్మానించి మొమెంటోలను అందజేశారు. శుక్రవారం జరిగిన సీతారాముల పట్టాబిశేక కార్యక్రమానికి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల క్రిష్ణారెడ్డి, ఎంపిపి మంద జ్యోతిపాండు, వైస్ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి, బడంగ్‌పేట మున్సిపల్ మేయర్ పారిజాతనర్సింహ్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, మాజీ పిఏసిఎస్ చేర్మెన్ సరికొం డ మల్లేష్, కాంగ్రెస్ మండల అద్యక్షులు క్రిష్ణనాయక్, శ్రీకాంత్‌రెడ్డి, జగన్ అన్నదాత కుమార్‌సారు, తోపాటు గ్రామపెద్దలు, వివిద గ్రామాల ప్రజా ప్రతినిదులు బిఆర్ఎస్‌నాయకులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు

**-పదవి విరమణ పొందిన ఉద్యోగులు సేవా భావాన్ని అలవర్చుకోవాలి**
**-సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచన**

**చేవెళ్ల, మార్చి 31, ప్రభాతవార్త**

పోలీసు శాఖలో అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. సైబరాబాద్ కమీషనరేట్‌లో ఎల్‌జిఎస్‌గా విలులు నిర్వహించి పదవీ విరమణ పొందిన బాబమ్మను శుక్రవారం సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించిన ఉద్యోగులు గౌవరం ఉంటుందని, పదవి విరమణ పోందిన ఉద్యోగులు అరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాజ సేవలో పాలు పంచుకోవాలన్నారు. రిటైర్‌మెంట్ డబ్బులను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖర్చు చేసుకోవాలని సూచించారు. ఎప్పుడైన ఎ అవసరం ఉన్న తనను సంప్రదించాలని సూచించారు. కో అపరేటివ్ క్రెడిట్ సోసైటీ ఫండ్ కింద 30,000 రూపాయల చెక్‌ను, అలాగే పోదుపు మొత్తం 2,60,000 లక్షల రూపాయలను పదవీ విరమణ పోందిన బాబమ్మ ఖాతలో జమ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం ట్రెజరర్ జి.మల్లేశంలున్నారు.



సైబరాబాద్ కమిషనేట్‌లో ఎల్‌జిఎస్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పోందిన బాబమ్మను సన్మానించిన సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.60.96 కోట్లు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరంనకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.60.96 కోట్ల అంచనా వ్యయంతో 717 పనులు మంజూరు చేయడం జరిగిందని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో 175 సిసి రోడ్లు,ఒక మెటల్ రోడ్డుతో పాటు ఒక సిసి డ్రైన్ పనులు ఉన్నాయని ఆయన తెలిపారు.మంజూరైన వాటిలో 652 పనులను రూ.54.35 కోట్లతో పనులు పూర్తి చేయడమైనదని తెలిపారు.మిగతా 65 పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని ఇట్టి పనులపై అధికారుల అనుమతిలో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టడం జరుగుతుందని ఇఇ ప్రకటనలో తెలిపారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

గ్రామ ప్రజలందరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లడం మాన్పించి,ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన్లయితే పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నవాబ్ పేట మండలం చించల్ పేట,గంగ్యాడ గ్రామాలలో చేపట్టిన పల్లె ప్రగతి పనులను, పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన గంగ్యాడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,ప్రాథమిక ఉన్నత పాఠశాలతో పాటు పల్లె దవఖాన,అంగన్‌వాడీ కేంద్రం, డంపింగ్ యార్డు,పల్లె ప్రకృతి వనం,క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చదువు ఆయుధం లాంటిదని ప్రతి విద్యార్థి బాగా చదువుకొని తమ తలరాతలు మార్చుకోవాలన్నారు.జీవితంలో అభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి బాగా చదవాలన్నారు.కష్టపడి చదివితే వందశాతం విజయం సాధించవచ్చున్నారు.పదవ తరగతిలో 10/10 సాధించే ఒక విద్యార్థికి గ్రామ సర్పంచ్ పదివేల రూపాయలు బహుమతిగా అందిస్తానని ప్రకటించగా,జిల్లా కలెక్టర్ స్పందిస్తూ,పాఠశాలలో పది పాయింట్లు సాధించిన వారందరికీ పది వేల చొప్పున ప్రోత్సాహకం అందిస్తానని ప్రకటించారు.ఫలితాలు వచ్చిన తర్వాత పాఠశాలకు తిరిగి వస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.పాఠశాల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు రాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు పాఠశాలకు రాకుంటే వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియపరచాలని,వారి ఇండ్లకు వెళ్లి తీసుకొని రావాలన్నారు.పాఠశాలలో వందశాతం ఫలితాలు కన్నా, క్వాలిటీగా విద్యను అందించిన తర్వాత ఫలితాలు ఎంత వచ్చిన పర్వాలేదు అన్నారు.క్వాలిటీ విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ రెండవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. వారి విద్యాసామర్థాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.హాజరు శాతం తక్కువగా ఉండడంతో,విద్యార్థులు పాఠశాలకు ఎందుకు రావడం లేదని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ప్రతివారం పేరెంట్స్ మిటీంగ్ నిర్వహించి విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు వచ్చేటట్లు చూడాలన్నారు.విద్యార్థులు సరిగా పాఠశాలకు రాకుంటే మూసివేసే పరిస్థితి ఎదురవుతుందన్నారు.మధ్యాహ్నం భోజనం క్వాలిటీగా లేదని,ప్రధానోపాధ్యాయుడు ఉమా మహేశ్వర రావుకు మెమో జారీ చేయాలని సూచించారు.



అక్కడే ఉన్న పల్లె దవఖాన,అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా దవఖానాలో చికిత్సలు పొందుతున్న గర్భిణీలు సక్రమంగా చికిత్సకు రావడం లేదని తెలుసుకొని అట్టి ఇద్దరు గర్భిణీలతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడి విషయాలు అడుగగా,వారు మాట్లాడుతూ....ప్రైవేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు పొందుతున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వందశాతం సాధారణ కాన్పులు చేపట్టడం జరుగుతుందని,నాణ్యమైన మందులు కూడా అందించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రసవం తర్వాత సక్రమంగా టీకాలు వేయించుకోవాలని మహిళలకు సూచించారు.గ్రామాలలో గర్భిణీలు,మహిళల ఆరోగ్యం పట్ల ఏఎన్ఎస్ఎంలు,ఆశావర్కర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వం అందించే మందులు నాణ్యమైనవని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.ఏఎన్ఎంలు,ఆశాలు,ప్రతిరోజు ఉదయం ఒక గంట సమయం కేటాయించి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను పరిశీలించాలని సూచించారు. గ్రామాలలో మార్పు రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అధికారులతో మంచి సేవలు అందిస్తుంది.ఆసుపత్రులు ,పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలకు రావాలని,ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు బాగా చదువుకొని పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై వచ్చి వారిని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని డంపింగ్ యార్డ్,పల్లె ప్రకృతి వనం,హరితహారం



నర్సరీ,క్రీడా ప్రాంగణాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాలలో పచ్చదనం,పారిశుధ్యం బాగుండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్లు ట్యాంకర్లను అందజేసిందని తెలియజేశారు.ప్రజలకు అవగాహన కల్పించి,చెత్తను రోడ్లపై పడకుండా చూడాలన్నారు.ప్రతిరోజు తడిపోడి చెత్తను వేరు వేరుగా సేకరించి సెగ్రిగేషన్ పనులు చేపట్టాలని సూచించారు. గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ సరిగా లేనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వచ్చే జూన్ మాసంలో పెద్ద మొత్తంలో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో కనీసం రెండు కిలోమీటర్ల ఫార్మేషన్ రోడ్లను ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులతో తప్పకుండా చేపట్టాలని పల్లె ప్రకృతి వనం,క్రీడా ప్రాంగణం బాగుందని కలెక్టర్ ప్రశంసించారు.అంతకుముందు చింతల్ పేట గ్రామంలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను,గంగ్యాడ గ్రామంలో చేపడుతున్న చెక్ డ్యామ్ పనులకు సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.చింతల్ పేట బ్రిడ్జి నిర్మాణంలో ఇద్దరు రైతులకు సంబంధించిన వ్యవసాయ భూమి కొల్పోతున్నందున వారితో మాట్లాడి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించడం జరుగుతుందని పనులకు అంతరాయం కలగకుండా సమస్యను కలెక్టర్ పరిష్కరించారు.చెక్ డ్యామ్ పనులను మే మాసంలో పూర్తి కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, ఇరిగేషన్ ఇఇ సుందర్,నవాబ్ పేట తహాసీల్దార్ రవీందర్,ఎంపిడివో సుమిత్ర,ఎంపిపి భావని,జడ్పిటిసి జయమనమ ,సర్పంచ్ గోవిందమ్మ,ఎంపివో విజయ్ కుమార్,గ్రామ కార్యదర్శి రాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి కుట్ర పూరితంగానే రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు

**-భారత్ జోడో యాత్రతో బిజెపి వెన్నులో వణుకు..**
**-మీడియా సమావేశంలో మాజీమంత్రి కొండా సురేఖ**

**వికారాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:**

బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగానే రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారని మాజీ మంత్రి కొడా సురేఖ ఆరోపించారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని సాకేత్‌నగర్ లోని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రతో భారతీయ జనతా పార్టీ నాయకులలో వణుకు పుట్టిందని అన్నారు. మూలన పడ్డ పాత కేసును తవ్వి కుట్రపూరితంగా రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించడం అవివేకం అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా బిజెపి కుట్రలు పన్నుతుందని అరోపించారు. రాహుల్ గాంధీ పట్ల ప్రజాదరణ పెరుగుతుండడంతో బిజెపి అధినాయకత్వంలో భయం పట్టుకుందని స్పష్టం చేశారు. నీరవ్‌మోడీ, లలిత్ మోడీ, నరేంద్ర మోడీ చట్టపట్టాలేసుకొని ఆర్థిక దోపిడీలో తమ వంతు పాత్ర పోషించడంలో ఒకరిని మించి మరొకరు ఎదిగారని ఆరోపించారు. పలు కార్పొరేట్ సంస్థలన్నీ నీరుగార్చి అదానికి ధార పోసిన నరేంద్ర మోడీ రాజకీయ పతనానికి నిదర్శనమని జోస్యం చెప్పారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం అంటేనే నీతికి నిజాయితీకి మారుపేరని అన్నారు. దేశాన్ని అవిచ్ఛిన్నం కాకుండా కాపాడడంలో కాంగ్రెస్ పార్టీని మించిన పార్టీ లేదని అభిప్రాయపడ్డారు. విపక్షాలు ఆరోపణలు చేస్తే వాటిని సద్విమర్శగా తీసుకొని ఏ తప్పు చేయలేదని అధికారపక్షం నిరూపించుకోవాలని సూచించారు. ప్రజాస్వామికంగా ప్రశ్నించే గొంతులు నొక్కి పెట్టాలన్న ఆలోచన మూర్ఖత్వమని విమర్శించారు. అధికార పక్షానికి ప్రశ్నించే విపక్షం గట్టిగా ఉంటేనే ప్రజాస్వామ్యం బతికి బట్ట కడుతుందని అన్నారు. చట్టబద్ధంగా ప్రశ్నించే గొంతును నొక్కితే ప్రజా కోర్టులోనే తేల్చుకుంటామని హెచ్చరించారు. ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు తప్పించే కాంగ్రెస్ పార్టీ చరిత్ర చాలా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి పేట్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి జగ్గరి రత్నారెడ్డి, మర్పల్లి మాజీ ఎంపీపీ నర్సిములు, మున్సిపల్ కౌన్సిలర్ మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమాల్ రెడ్డి, అనంతరెడ్డి, రెడ్యా నాయక్, పూడూరు పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, నాయకులు సంతోష్ గౌడ్, చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొడా సురేఖ

## మైసిగండిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురోహితులు

**కడ్తాల్, మార్చి 31 ప్రభాతార్త :**

కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత శివాలయ, రామాలయంలో కొలువైన శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం వేద పండితులు మురళిశర్మ, భానుప్రకాష్‌లచే చక్రతీర్థము, పుష్కరస్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ సిరోలి పంతునాయ్, ఈఓ స్నేహలతల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, అరుణ్, ఆలయ ట్రస్టు సభ్యులు ఆర్‌పి భాస్కర్,ముఖ్య అర్చకడు మాదారం యాదగిరి సిబ్బంది, ఎం. బొడియా నాయక్, పి. కృష్ణ, బి. చంద్రయ్య, జి.రాములు, జి. దేవేందర్, జి.o మాదేవి, ఎస్. శ్రీనివాసులు, ఎం. మహేష్, ఎ. పత్యనాయక్, కె. హర్షవర్ధన్, ఎస్. కృష్ణయ్య, బిబిచారి, డిష్ శ్రీను, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపిని బలోపేతం చేయటానికి బూత్ స్థాయిలో కసరత్తులు

**- బూత్ సశక్తికరణ్ అభియాన్ సమావేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 31, ప్రభాతవార్త**

బిజెపిని మరింత బలోపేతం చేయటానికి బూత్ స్థాయిలో పార్టీ నాయకులు కసరత్తులు చేపట్టారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా చీర్యాలలో మేడ్చల్ నియోజకవర్గ స్థాయిలో బూత్ సశక్తికరణ్ అభియాన్ సమావేశాన్ని నిర్వహించి పార్టీ నేతలు బూత్ స్థాయి నాయకులకు పార్టీ బలోపేతం కోసం దిశదశ మార్గనిర్దేశం చేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయటానికి, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లటంతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండటానికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా జాతీయ కార్యదర్శి,రాష్ట్ర ఇంచార్జి అరవింద్‌మీనన్ మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాదవి, జిల్లా ఇన్‌చార్జి వేముల నరేందర్‌రావు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు జిల్లాల తిరుమలరెడ్డి, కూరపాటి విజయ్‌కుమార్, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి కాలేరు రామోజీ, కార్పోరేటర్లు సామల పవన్‌రెడ్డి, కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు అమరం సరస్వతి, తిరువెంగళ లక్ష్మి, సముద్రాల హంసారాణి, గొంగళ్ల మహేశ్, జిల్లా నాయకులు, మండలాల నాయకులు, మున్సిపాల్టీల, కార్పోరేషన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు, అల్పకాలిక విస్తారక్‌లు, బూత్‌స్థాయి అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిధిలోని చీర్యాలలో మేడ్చల్ నియోజకవర్గం స్థాయిలో జరిగిన బిజెపి బూత్ సశక్తికరణ్ అభియాన్ సమావేశం, పాల్గొన్న బిజెపి నాయకులు

## ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం మౌనం వీడాలి

**-ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 31, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మౌనం వీడాలని, మాదిగ సమాజాన్ని మోసం చేయవద్దని, ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న .ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తామని హామీ ఇచ్చిందని ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవటం దారుణమన్నారు. తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి రావాలని కలలు కంటుందని, అయితే కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించకుంటే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అశోక్ స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఇంచార్జి కేశపగ రాంచందర్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి బుర్రి సతీష్, బి.స్వామి, బి.శంకర్, ఎం.సంజీవ, శ్రీనివాస్, పి.అంజన్న, చంద్రశేఖర్, తిరుపతి, ఆర్.యాదగిరి, ఎం.స్వామి, జి.రాంచందర్, డి.స్వామి, ఎ.నర్సింగ్, టి.చిరంజీవి, పి.ప్రణయ్ వి.శివ, బి.సాయి, మదన్, మౌనిక, ఎం.శ్రీనివాస్, శివ, తదితరులు పాల్గొన్నారు.





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు,పాల్గొన్న ..ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్,పలువురు నాయకులు

## పోచారం మున్సిపల్ వార్షిక బడ్జెట్ రూ.21 కోట్ల 33 లక్షల 69 వేలు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ 2023 24 ఆర్థిక సంవత్సరానికిగాను 21 కోట్ల 33 లక్షల 69 వేల రూపాయల అంచనా ఆదాయ బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపిందని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ బడ్జెట్ సమావేశం చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో 2023 24 ఆర్థిక సంవత్సరానికి కౌన్సిల్ బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదం తెలిపింది. 21 కోట్ల 33 లక్షల 69 వేల రూపాయల ఆదాయ బడ్జెట్‌కుగాను 20 కోట్ల 77 లక్షల 65 వేల రూపాయల వ్యయం కానుండగా 56 లక్షల నాలుగు వేల రూపాయల మిగులు నిల్వతో బడ్జెట్ రూపొందించినట్లు కౌన్సిల్ పేర్కొంది. ఇట్టి ముసాయిదా బడ్జెట్‌ను చైర్మన్ బి. కొండల్ రెడ్డి ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదముద్ర వేసినట్లు తెలిపారు. ప్రతి అంశంపై సుదీర్ఘంగా చర్చించి బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. 18 కోట్ల 53 లక్షల రెవెన్యూ ఆదాయం కాగా అందులో పది శాతం గ్రీన్ బడ్జెట్ కింద ఒక కోటి 85 లక్షల 39 వేలు కేటాయించినట్లు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికిగాను రెండు కోట్ల 44 లక్షల 51 వేల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. మున్సిపల్‌లో మౌళిక వసతుల కల్పనకు 9 కోట్ల 22 లక్షల 4 వేల రూపాయలు కేటాయించినట్లు చైర్మన్ పేర్కొన్నారు. రాబోయ సంవత్సరంలో మున్సిపల్‌ను అన్ని రంగాల్లో ఆగ్రపథాన నిలిపేందుకు సహాయపడుతుందని చైర్మన్ ఆకాంక్షించారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ అగ్ర సురేశ్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్, నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మీశేఖర్, బి. హరిప్రసాద్‌రావు, సామల శ్రీలత, బద్దం మమతరాణి, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, సుర్వీ రవీందర్ గౌడ్, సుర్వీ సుధాలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, మున్సిపల్ ఏఈ.నరేశ్, మేనేజర్ టి. నర్సింహులు పాల్గొన్నారు.





.పోచారం మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

## సోమన్‌గుర్తి అటవీ ప్రాంతంలో కాలి బూడిదైన అస్తిపంజరం లభ్యం

**న-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ -భయాందోళనలో ప్రజలు**

**పూడూరు, మార్చి 31, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లాలో ధారుణం చోటుచేసుకుంది.కాలిన గుర్తుతెలియని శవం అస్తిపంజరం అటవీ ప్రాంతంలో కనిపించడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురువుతున్నారు.ఈ ప్రాంతంగుండా మట్టిరోడ్డు ఉండడంతో ఎవరో గుర్తుతెలియని దుండగులు ఇక్కడ ఈ ధారుణానికి వడిగట్టినల్లు అనుమానిస్తున్నారు.పూర్తిగా కాలిబూడిదై గుర్తు తెలియకుండా ఉన్న ఈ శవం ఏప్రాంతానికి చెందింది,ఇక్కడే హత్యచేశారా? లేక ఎక్కడో హత్యచేసే ఇక్కడికి తీసుకువచ్చి కాల్చివేశారా? అన్న సందేహాలను వెలిబుచ్చుతున్నారు.చెన్‌గోముల్ పోలీసులు,గ్రామస్తుల కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు తమపనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా,సోమన్‌గుర్తి నుండి టేకులబీడు తాండకు వెళ్లు మట్టిరోడ్డు సమీపంలో గుడురోనిలొద్దిలో ఓ కాలిన శవం కనిపించింది.ఈ విషయాన్ని స్థానిక విఆర్ఎకు తెలియజేయగా,విఆర్ఎ సమాచారం మేరకు తహశీల్దారు మోహన్,ఆర్ఐ గిరిధర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.పరిగి డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,అద్వర్యంలో సిఐ వెంకట్‌రామయ్య,చెన్‌గోముల్ ఇంచార్జీ ఎస్ఐ విఠల్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.శవం పక్కన గాజులు ఉండడంతో కాలిఉన్న శవం మహిళదిగా ఉండొచ్చని అనుమానిస్తున్నారు.మిగత వివరాల సేకరణకు క్లూస్‌టీం,డాగ్‌స్క్వాడ్‌లను రప్పించారు.స్థానిక విఆర్ఎ రామక్రిష్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పరిగి డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సిఐ ఎంకట్‌రామయ్య, ఎస్ఐ విఠల్‌రెడ్డి తదితరులు

## ఘనంగా సుబ్రహ్మణేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవం



**కీసర మార్చి31,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ.వార్డులోని ఈస్ట్ గాంధీ నగర్‌లో వెలసిన శ్రీ వల్లి దేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం 5వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.అదే విధంగా ఆలయానికి దాతల సహాయంతో నూతనంగా నిర్మించిన కమాన్‌ను చైర్మన్ చంద్రారెడ్డి,ఆలయ అధ్యక్షుడు ,కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట రెడ్డిలు ప్రారంభించారు.అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో లావణ్య శ్రీనివాస్ ,కౌకుట్ల కృష్ణా రెడ్డి,మాజీ ఎంపిపి స్వప్న ,కాలనీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,జశ్వంత్ సింగ్,ఆలయ కమిటీ సభ్యులు ఎన్‌జికె మూర్తి,కొండల్ రెడ్డి,వెంకటేశ్వర్లు, సత్యనారాయణ,కైలాష్ యాదవ్,ప్రవీణ్,శ్రీనివాస్,వెంకట్ ,భూపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఆసరా : చైర్మన్



పెన్షన్ అందజేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్

**కీసర మార్చి31,ప్రభాతవార్త :**
నిరుపేదలకు అండగా ఆసరా పెన్షన్ పథకం నిలుస్తుందని చైర్మన్ చంద్రారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని రామగోని చంద్రమ్మకు చైర్మన్ చంద్రారెడ్డి పెన్షన్‌ను అందజేశారు.గతంలో ఆమె భర్త రామగోని బాలిశెట్టి పేరు మీద పెన్షన్ వచ్చేదే అతను చనిపోవడంతో ప్రభుత్వ కొత్తగా తెచ్చిన జీవో ప్రకారం ఆయన పెన్షన్‌ని తక్షణమే ఆయన భార్యకు చైర్మన్ చంద్రారెడ్డి,శ్రీనివాస్ గౌడ్ అందజేశారు.

**3వ తేదీ నుంచి 13వరకు పదవతరగతి పరీక్షలు : డిఇఓ**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 31,ప్రభాతవార్త**
ఏప్రిల్ 3వ తేదీ నుంచి 13వరకు పదవతరగతి పరీక్షలు జరుగనున్నట్లు మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరం పదవతరగతి వార్షిక పరీక్షలు 3వ తేదీ నుంచి 13వరకు జరుగనున్నట్లు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.50వరకు పరీక్షలు నిర్వహించబడనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సలహాలు, సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీనెంబరు 040-35659758ఫోన్‌కు సంప్రదించవచ్చని డిఇఓ సూచించారు. 31 ఘట్‌కేసర్ రూరల్ 4 జిటికె.పోటో.4.అవుశాపూర్‌లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న మల్లారెడ్డి హెల్త్ సీటీ చైర్మన్ భద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి తదితరులు.

## పేద ప్రజలకు చీరలు పంపిణీ



ప్రజలకు చీరలు అందజేస్తున్న ఆవుల లలిత శంకర్

**శంషాబాద్ మార్చి31,ప్రభాతవార్త :**
శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మధురానగర్ కాలనీలోని నిరుపేద ప్రజలకు చీరలను ఉచితంగా పంపిణీ చేశారు.శంషాబాద్ పట్టణంలోని శంకర్‌చిట్ ఫండ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ ఆవుల లలిత శంకర్ ఆధ్వర్యంలో డైరెక్టర్లు ఆవుల కవిత శ్రావణ్ కుమార్ చీరలను పంపిణీ చేశారు.నిరుపేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు శ్రవణ్ కుమార్ తెలిపారు.కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా వీటిని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మధురానగర్ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు చేవెళ్ల కవితా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి



కొర్రెముల జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేస్తున్న వార్డు సభ్యుడు యారుకల దుర్గారాజు గౌడ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:**
పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఇటు పాఠశాలకు, అటు తల్లితండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల జడ్పీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు యారుకల దుర్గారాజు గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పదవ తరగతి హాల్ టిక్కెట్లు పంపిణీ చేసి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దయ్యాల ఆంజనేయులు, కోళ్ల ఈశ్వరి, బార్గవి, నగేశ్, పర్నాటి బాబు, గుమ్మడవెల్లి బాస్కర్, మాటూరి సుష్మరవికుమార్, గుబ్బరిలక్ష్మీమన్యం, బీఆర్ఎస్ నాయకులు కోళ్ల యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవుశాపూర్‌లో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ గ్రామంలో గురువారం రాత్రి శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హెల్త్ సిటి చైర్మన్ సిహెచ్. భద్రారెడ్డి హాజరై కల్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డితో కలిసి భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పన్నాల మల్లారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు డొంకెని బిక్షపతి గౌడ్, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, ఎప్ఎస్‌సీఎస్ డైరక్టర్ పోచిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, నాయకులు పన్నాల ప్రతాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

**-ప్రశ్నించే గొంతును నొక్కటం దారుణం**
**-మాజీ ఎంపి,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి**
**-ఎంపిగా రాహుల్‌గాంధీపై చేసిన అనర్హత ఉత్తర్వును ఉపసంహరించుకోవాలి**



మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి,పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్, పాల్గొన్న నాయకులు హరివర్ధన్‌రెడ్డి,సోమశేఖర్‌రెడ్డి,అభిలాష్,హనుమంత్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 31, ప్రభాతవార్త**
దేశంలో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలు చేస్తుందని, ప్రశ్నించే గొంతును నొక్కటం దారుణమని, జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై చేసిన ఎంపిగా అనర్హత ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకుంటే దేశంలోని ప్రతిపక్షంలో ఉన్న 17రాజకీయ పార్టీలతో పెద్ద ఎత్తున పోరాటాలు చేయటానికి సిద్ధం అవుతున్నట్లు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు,మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జిల్లా విలేకరుల సమావేశాన్ని జిల్లా డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ఏర్పాటు చేశారు. జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా ఆ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ,మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి తొందరపాటు నిర్ణయాలకు దిగి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. గతంలో దేశంలో మూడు నల్లచట్టాలను తెచ్చి రెండేళ్ల పాటు రైతాంగంను ఇబ్బందులకు గురిచేసి తీరా రైతాంగ పోరాటాలతో కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ దిగి వచ్చి ఆ చట్టాలను రద్దు చేశారని ఆయన గుర్తు చేశారు. అదే విధంగ ఎంపిగా ఉన్న రాహుల్‌గాంధీపై తొందరపడి అనర్హత వేటు వేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. యావత్ దేశవ్యాప్తంగ రాహుల్‌గాంధీకి మద్దతుగా పోరాటాలు, ఆందోళనలు కొనసాగుతున్నాయని, వెంటనే ఎంపిగా కొనసాగటానికి ఆ ఉత్తర్వులను వెనిక్కి తీసుకోకుంటే దేశవ్యాప్తంగ ప్రతిపక్ష పార్టీలు అన్ని కూడ పోరాటాలకు దిగి ప్రజలను భాగస్వామ్యం చేయటం జరుగుతుందన్నారు. పార్లమెంట్‌లో ఆధానిపై మాట్లాడినందుకు కోర్టు తీర్పును ఆసరా చేసుకుని అత్యవసరంగ ఎంపిగా కొనసాగకుండా రాహుల్‌గాంధీపై వేటు వేయటం దారుణమని, రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే బిజెపి ప్రభుత్వం ఆయన ఎంపిగా కొనసాగకుండ అనర్హత వేటు వేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకవచ్చిందని, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కూడ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తీసుకరావటం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ విప్లవాత్మకంగ మార్పులు తెచ్చిందని, ఇక ముందు కూడ రాహుల్‌గాంధీపై చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విప్లవాత్మక మార్పులకు, ఆందోళనకు, పోరాటాలకు దిగనుందని మల్లు రవి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలకులు ప్రాణత్యాగాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. కేంద్రం ఇడి, సిబిఐ,ఐటి సంస్థలను బిజెపి సంస్థలుగా ఉపయోగించుకుంటున్నట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటానికి ప్రజలు భాగస్వాములు కావాలని మల్లు రవి పిలుపునిచ్చారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, రాహుల్‌గాంధీ ప్రధాని కావటం ఖాయమని మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు. డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, ఉప్పల్ బ్లాక్ అధ్యక్షులు ఎస్.సోమశేఖర్‌రెడ్డి, అభిలాష్, కొలను హన్మంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంకుశపాలన కొనసాగిస్తుందని, మోదీ,అమిత్‌షాలు వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్నారని విమర్శించారు. దేశంలో దోచుకునే వారినే బిజెపి ప్రభుత్వం అందలం ఎక్కిస్తుందని విమర్శించారు. గాంధీ కుటుంబంపై కక్షపూరిత చర్యలకు బిజెపి ప్రభుత్వం పాలుపడుతుందని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు కార్పోరేటర్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, టిపిసిసి ప్రతినిధి సాయి చరణ్‌యాదవ్, కృష్ణాగౌడ్, డి.రమేష్, రాఘవేంద్ర, సిఎల్ యాదగిరి, అశోక్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంసిపల్లికి రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం



మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కావటంతో ఆ గ్రామ సర్పంచు జామ్ రవి రాష్ట్ర మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి, మల్లారెడ్డిల చేతుల మీదుగా అవార్డును అందుకున్న దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 31, ప్రభాతవార్త**
సిఎం కెసిఆర్ దత్తత తీసుకున్న మూడుచింతలపల్లి గ్రామపంచాయతీకి ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి రాష్ట్ర మంత్రులు కెటి రామారావు. ఎర్రబెల్లి దయాకర్‌రావు, సిహెచ్ మల్లారెడ్డిల చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డును అందుకుని వారి అభినందనలు పొందారు. గ్రామ సర్పంచు జామ్ రవితో పాటు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డిలను మంత్రులు సన్మానించి అభినందించి మెమోంటోలను, ప్రశంసపత్రాలను (అవార్డులను) అందజేశారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో జరిగిన కార్యక్రమంలో మూడుచింతలపల్లి గ్రామపంచాయతీకి రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. మేడ్చల్ జిల్లా నుంచి మూడుచింతలపల్లికి జాతీయ పంచాయతీ అవార్డులో భాగంగ రాష్ట్ర స్థాయిలో అవార్డుకు ఎంపికైంది. సిఎం కెసిఆర్ దత్తత తీసుకుని పలు అభివృద్ధి పనులు చేయటంతో పాటు గ్రామ పంచాయతీ నుంచి చేపట్టిన అభివృద్ది పనులను కూడ పరిశీలించి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికకు పంపించగ రాష్ట్ర స్థాయిలో మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీని ఎంపిక చేసినట్లు అధికార వర్గాల నుంచి సమాచారం. అయితే ఈ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానం కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా నుంచి జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, జడ్పీసిఇఓ దేవసహాయం, డిపిఓ రమణమూర్తి, డిఎల్‌పిఓ స్మిత, మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు పాల్గొన్నారు. అయితే జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లాకు చెందిన పలువురు సర్పంచులు అవార్డు ప్రధాన కార్యక్రమంకు తరలివెళ్లారు.

**..జాతీయ స్థాయికి ఎంసిపల్లి గ్రామపంచాయతీ ప్రతిపాదనలు..**
మేడ్చల్ జిల్లాతో పాటు అదే విధంగ తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి అవార్డుకు మూడుచింతలపల్లి గ్రామపంచాయతీని గుర్తించి ఎంపికకు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు అధికార వర్గాల ద్వారా సమాచారం. అయితే అతి త్వరలోనే మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ జాతీయ స్థాయిలోనూ అవార్డును అందుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీని కోసం రాష్ట్ర స్థాయి అధికారులు కూడ మూడుచింతలపల్లిని సందర్శించి చేపట్టిన అభివృద్ధి పనులను చూసి జాతీయ స్థాయిలో అవార్డుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలోనే మూడుచింతలపల్లికి తరుచూ అరుదైన గుర్తింపు దక్కుతూనే వస్తుంది. సిఎం కెసిఆర్ మూడుచింతలపల్లిని దత్తత తీసుకోవటంతో పాటు కొత్తగా మూడు చింతలపల్లి మండలం చేయటంతో పాటు మండలంపై అధికారులు, ప్రజాప్రతినిధులు కూడ ప్రత్యేక శ్రద్ధ చూపటంతో అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని చెప్పవచ్చు. మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి శుక్రవారం రాష్ట్ర స్థాయిలో అవార్డును అందుకోవటం పట్ల పలువురు అభినందించారు.

## సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు

**-ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు**



అన్నోజిగూడలోని సీతారాముల విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలకు సంపూర్ణ సహాయసహకారాలు అందించినందుకు తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్, శ్రీ ఆంజనేయ స్వామి షిరిడీ సాయి అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపక కమిటి అధ్యక్షుడు బాలగోని బాల్‌రాజ్ గౌడ్ కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు శుక్రవారం ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి కల్యాణం సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్నదానం చేసినందుకు బాల్‌రాజ్ గౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్‌కు నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా బాల్‌రాజ్ గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీ రామనవమి సందర్భంగా అన్నదానం చేయడంతో పాటు కల్యాణోత్సవ ఏర్పాట్లకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. శ్రీ రామ నవమి సందర్భంగా భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఇతర సంస్థలు చేసినట్లుగా కొన్ని పత్రికల్లో వెలువడిన వార్తను వారు ఖండించారు. ప్రైవేటు సంస్థలు చందా రూపంలో నగదు ఇచ్చాయని తెలిపారు. అన్నదానం మాత్రం బాల్‌రాజ్ కుటుంబ సభ్యులే నిర్వహించారని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధికి వారు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వహకులు బాలగోని సుమన్ గౌడ్, ఏ. లక్ష్మణ్ గౌడ్, బాత్కుల శ్రీకాంత్ గౌడ్, అల్వా ప్రభాకర్, రాధారపు బాలకృష్ణ, యాంజాల శివ, నల్లవెల్లి వినోద్, సురేశ్ నాయక్, రాధారపు కుశాల్ తెలిపారు.

## ఘట్‌కేసర్ మున్సిపల్ అంచనా బడ్జెట్ రూ.12.60 కోట్లు

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:**
ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం చైర్‌పర్సన్ పావనియాదవ్ అధ్యక్షతన 2023-24 సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ సమావేశం జరిగింది. ఈఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.12.60 కోట్లు కేటాయిస్తూ మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మాణ ం చేసింది. మున్సిపల్ కార్మికులు, సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపుతో పాటు సాధారణ నిర్వహణ, వార్డుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కౌన్సిల్‌లో నిర్ణయించారు. పట్టణంలో సమస్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టి పరిష్కరించాలని కౌన్సిలర్లు కోరారు. ప్రతి వార్డుకు ఒక చెత్త సేకరణ వాహనాన్ని ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ, నీటిపైపు లైను మరమ్మత్తు పనులు చేపట్టాలని స్వచ్ఛ ఘట్‌కేసర్ లక్ష్యంగా పాలన సాగించాలని నిర్ణయించినట్లు చైర్‌పర్సన్ పావనియాదవ్ తెలిపారు. ఈసమావేశంలో మునిసిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్ రెడ్డి, పల్లె అరుణ, ఎస్‌కె.శౌకత్‌మియా, బొట్టు అరుణ, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

## ప్రశ్నిస్తున్న గొంతుకను నొక్కేయాలని చూస్తున్న కెసిఆర్ సర్కార్

**- వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం**

**షాద్‌నగర్, మార్చి 31, (ప్రభాతవార్త) :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రజాపాలనలో పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం చేయడానికి వచ్చిన షర్మిలమ్మను అక్రమ అరెస్టు చేయడం ప్రభుత్వ హేయమైన చర్య అని వైస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం బీఆర్ఎస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అధికార పార్టీ అసమర్థ పాలన వల్లనే టీఎస్‌పీఎస్‌సీలో పేపర్ లీకేజీలు జరిగాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తు ప్రశ్నిస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఎందరో విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ తీరును ప్రశ్నించ దానికి వైఎస్ షర్మిలమ్మ టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయానికి వెళ్తుంటే అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి సరైన న్యాయం చేయలేని ఈ ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి ఎంతో దూ రం లేదని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ది చెపుతారని ఆయన అన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డులోని బొక్కోనిగూడ చౌరస్తా వద్ద మన అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఆయన రబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎదులాబాద్ రోడ్డుపై వెళ్లే పాదచారులు, వాహనదారులకు వేసవిలో దాహం తీర్చేందుకు మట్టి కుండల్లో త్రాగునీరు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈకార్యక్రమంలో మన అక్షయ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచులు పోతబత్తిని స్టీవెన్, చిలుగూరి సాయిలు, మాజీ వార్డుసభ్యులు మీసాల సుధాకర్‌రావు, నాయకులు కట్ట సంజీవరెడ్డి, కట్ట బాల్‌రెడ్డి, బొక్క మల్లారెడ్డి, కట్ట దామోదర్‌రెడ్డి, కట్ట మధుసూధన్‌రెడ్డి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, గోపి, బొక్క మధుసూధన్‌రెడ్డి, నగేశ్, మహేశ్, రాంనాథ్, రమేశ్, మహేందర్‌రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ



తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఉచితంగ పరీక్షల సామాగ్రిని పంపిణీ చేసిన తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు ఆర్.భరత్‌సింగ్,పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు

**శామీర్‌పేట, మార్చి 31, ప్రభాతవార్త**
తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరీక్షల కోసం ఉచితంగ సామాగ్రిని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు ఆర్.భరత్‌సింగ్ పంపిణీ చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఏప్రిల్ 3నుంచి పరీక్షలు ఉన్నందున వారికి పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, జామెట్రీబాక్స్‌లు,పెన్సిల్స్‌ను ఉచితంగ ఆయన అందజేశారు. విద్యార్థులు పరీక్షలు మంచిగ రాసి ప్రతిభను చాటాలని మంచి ఫలితాలు సాధించాలని ఉత్తీర్ణతను సాధించాలని భరత్‌సింగ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఎంఇఓ వసంతకుమారి, ఉపాధ్యాయులు వెంకటేశం, తిరుమలేశ్, మేరీ, నాగశారద, అన్నపూర్ణ, వరలక్ష్మి, అమీనా, వనజ, రజిని, మంజుల, శ్రీదేవి, శ్వేత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కోసం కెఎస్ఆర్ ట్రస్టు విరాళం



నాటక ప్రదర్శనలో మాట్లాడుతున్న శరత్‌కుమార్‌రెడ్డి

**దోమ.మార్చి 31 ప్రభాతవార్త :**
దోమ మండలంలోని మోత్కూర్ గ్రామానికి చెందిన కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి బిజెపి పార్టీలో చేరి దోమ మండలంతో పాటు మిగితా మండలాల్లో కూడ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.తాజాగా దోమ మండలంలోని బట్లచందారం గ్రామములో శ్రీ పోతులూరి వీరబ్రహ్మంస్వామి చరిత్ర వీదినాటకం గ్రామస్తులు ప్రాంబించారు.గ్రామస్తులు సహాయం కోరి గ్రామానికి రావాలని కోరగా వీది నాటకం కోసం 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామానికి వచ్చిన ఆయన గుంతల రోడ్డును చూసి బాగా లేనందున గమనించి తన స్వంత ఖర్చులు 10వేల రూపాయలతో గ్రామానికి మట్టి రోడ్డు వేయిస్తానని గ్రామస్తులకు హామి ఇచ్చారు.దోమ మండల కేంద్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి మహత్యంవీది నాటకం ప్రారంభించగా నిర్వాహికులు జాకారంనారాయణకు 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు శేరి రాం రెడ్డి,యువమోర్చాఅధ్యక్షులు మేకలనర్సిములు, సురారం క్రిష్ణ, గొల్లమహేశ్, కావలి ఆశన్న,నరేశ్,బొంగుమల్లేశం,తదితరులు పాల్గోన్నారు.

**అంత్యక్రియలకు ఆర్థిక సహాయం**
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామములో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంలో శుక్రవారం నాడు కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామానికి చెందిన గూడ వెంకటమ్మ, గట్టు నర్సమ్మ వృద్దురాల్లు అనారోగ్యంతో మృతి చెందారు.మృతి విషయం తెలుసుకున్న శరత్‌కుమార్‌రెడ్డితమ స్వంత గ్రామము కావడంతో మృతుల కుటుంబ సభ్యులను పరమార్శించి మనోధైర్యాన్ని అందించారు. అంత్యక్రియల కోసం తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం ఒక్కోక్కరికి పది వేల చొప్పున రెండు కుటుంబాలకు 20వేలు అందజేశారు.ఈ కార్యక్రమములో అజయ్ కుమార్‌రెడ్డి.కండక్టర్ మల్లయ్య,కొత్తపేట వెంకటయ్య,అంజిలయ్య, చెన్నయ్య,రాములు,యాదయ్య,ఇస్వయ్య,చెంద్రయ్య,తదితరులు పాల్గోన్నారు.

## లక్ష్మీపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



లక్ష్మీపల్లిలో పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న ఎస్సై తదితరులు

**కొడంగల్,మార్చి 31ప్రభాతవార్త**
మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై రవిగౌడ్,ఆర్ఐ మాట్లాడుతు స్వేచ్ఛా, సమానత్వం,మూఢనమ్మకాలు,బాల్య వివాహాలు,బాలకార్మిక వ్యవస్థ,మహిళలు,చిన్న పిల్లలపై జరిగే అరాచకాలపై అవగాహన కల్పించారు.కార క్రమంలో పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిగాయపల్లిలో ఘనంగా శ్రీరామ శోభాయాత్ర



పూడూరు మండలం సిరిగాయపల్లిలో శ్రీరామ శోభయాత్రలో పాల్గొన్న భక్తులు, తదితరులు

**పూడూరు, మార్చి 31, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని సిరిగాయపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీరామ శోభయాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది.శ్రీరామ నవమి సందర్భంగా గురువారం సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించగా,మరుసటిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సర్పంచ్ కవితా వెంకటదాసు అద్వర్యంలో శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలనుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని వీధివీధిలో,గడపగడపకు పల్లకిసేవలో దర్శనమిచ్చిన సీతారామచంద్రులకు కొబ్బరికాయలు,గుమ్మడికాయలు కొడుతూ,పూలతో స్వాగతం పలికారు.డప్పుచప్పుళ్లు,బాజా భజంత్రీలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించాను.ఈ సందర్భంగా గ్రామంలో శ్రీరామ జయరామ జయజయ రామ నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సత్యనాకామణ,వెంకటదాసు,నర్సి లు,వెంకటయ్య,దయాకర్,జగన్‌మోహన్‌రెడ్డి,రాజు,తిర్మలయ్య,పలు యువజన,మహిళా సంఘాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏయూలో యంత్ర అభ్యాసంపై సదస్సు



ఏయూలో యంత్ర అభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న వీసీ రామచంద్రం, సాయికత్‌దత్ తదితరులు

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం యంత్ర అభ్యాసంపై సదస్సు నిర్వహించారు. ఐఈఈఈ అనుసంధానంతో కృత్రిమ విభాగం ఏర్పాటు చేసిన నిపుణుల చర్చ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యంత్ర అభ్యాసం పుస్తక రచయిత సాయికత్‌దత్ హజరై ప్రసంగించారు. ఏయూ ఉపకులపతి ఎస్.రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌ఫాతిమా, విభాగాధిపతి మల్లికార్జున్‌రెడ్డి, డీన్ వి.విజయ్‌కుమార్‌లు పాల్గొని సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో 240 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా కార్యక్రమంలో సంచాలకులు ఎం.మాధవి పలు విభాగాల ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్ నిర్లక్ష్యం వల్ల మహిళ మృతి

**ధారూర్ మార్చి31,ప్రభాతవార్త :** ఆర్ఎంపి డాక్టర్ చేసిన వైద్యం వికటించి ధారూర్ మండలం లక్ష్మీ నగర్ తండాకు చెందిన గుమ్మి బాయ్ మృతి చెందింది.వారు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీ నగర్ తండాకు చెందిన గమిని భాయ్ (45) కుమ్మరిపల్లి తండాలో ఉన్న కూతూరు ఇంటికి వెళ్లింది. గురువారం కూరగాయలు తరుగుతుండగా చేతీకి గాయం అయింది.వెంటనే నాగారంలో ఉన్న ఆర్ఎంపి డాక్టర్ నాగేష్ వద్దకు వెళ్లింది.ఆర్ఎంపి డాక్టర్ ఇంజక్షన్ ఇవ్వడంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది.వెంటనే వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరిశీలించిన వైద్యులు మృతి చెంది నట్లు నిర్ధారించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కస్టమర్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత

శామీర్ పేట మార్చి31,ప్రభాతవార్త : అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహనాల బ్రాండ్ అయిన ఒకయ్య ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవి) ఎఐఎస్ 156 సవరణ 3 ఫేజ్ 2 క్రింద ఎలక్ట్రిక్ వాహనాలకు ఐసిఎటి ధృవీకరణను పొందింది.ఇది ఎలక్ట్రిక్ వాహనాల కోసం డిజైన్,నిర్మాణం,మరియు ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా బ్యాటరీ ప్యాక్ అలాగే దాని భాగాలను పరీక్షించడంతో పాటు అన్ని భద్రతా అవసరాలను కవర్ చేస్తుంది.డైరక్టర్ అన్షుల్ గుప్తా మాట్లాడుతూ..కస్టమర్ భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని పేర్కొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్‌కు శంకర్‌పల్లి సిఐ మహేష్‌గౌడ్ అటాచ్

(వార్తకు స్పందన)

-శంకర్‌పల్లి నూతన సిఐగా ప్రసన్నకుమార్ బాధ్యతలు
-పోలీసులు చట్టవ్యతిరేకంగా విధులు నిర్వర్తిస్తే చర్యలు తప్పవు
-సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర హెచ్చరిక




శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్

**చేవెళ్ల, మార్చి 31, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి సిఐపై వెల్లువెత్తుతున్న ఆరోపణలుపై ఆ..ఖాకీ..మహ ముదురు..అనే శిర్షికతో వార్త దిన పత్రిలో ఈనెల 31న శుక్రవారం ప్రచురితమైన కథనంకు సైబరాబాద్ కమీనర్ స్టీఫేన్ రవీంద్ర స్పందిచారు. విధులు నిర్లక్ష్యంగా నిర్వహించడంతో పాటు పలు అరోపణలు ఎదుర్కోంటున్న శంకర్‌పల్లి సిఐ మహేష్ గౌడ్‌ను సైబరాబాద్ కమీషనరేట్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు సైబరాబాద్ కమిషనర్ స్టీఫేన్ రవీంద్ర జారీ చేశారు. సైబరాబాద్ కమీషనేట్‌లోని సిపిఓ కార్యలయంలో శంకర్‌పల్లి సిఐ మహేష్‌గౌడ్ రిపోర్టు చేయాలని అదేశాలు జారీ చేశారు. మధపూర్ సిసిఎస్ కార్యాలయంలో సిఐగా పని చేస్తున్న ప్రసన్నకుమార్‌ను శంకర్‌పల్లి నూతన సిఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శంకర్‌పల్లి నూతన సిఐగా ప్రసన్నకుమార్ శుక్రవారం భాద్దతలు స్వీకరించారు. పోలీసులు ఏవరైన చట్టవిరుద్ద కార్యక్రమాలకు పాల్పడితే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ కమీషనర్ స్టీఫేన్ రవీంద్ర హెచ్చరించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చిన భాధితు లకు సరైన న్యాయం చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, పోలీసులు తమవిధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**ధారుర్ మార్చి31, ప్రభాతవార్త :** ధారుర్ మండలంలోని తరిగోపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ కుమార్ మాట్లాడుతూ...పదో పరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి 100శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.90 కోట్లతో శంషాబాద్ మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం



బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**శంషాబాద్ మార్చి31, ప్రభాతవార్త :** 2023-2024 ఆర్థిక సంవత్సరానికి 97 కోట్ల రూపాయల అంచనాతో బడ్జెట్‌ను శంషాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఆమోదించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశానికి రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంచనాలతో రూపొందించిన ఈ బడ్జెట్లో 97 కోట్ల 23 లక్షల రూపాయలతో రూపొందించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తెలిపారు. ఇందులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 20 కోట్ల 30 లక్షల రూపాయలు, హెచ్ఎండిఏ నిధుల నుండి 50కోట్ల రూపాయలు, టియుఎఫ్ఐడిసి ఫండ్ నుండి 20 కోట్ల రూపాయలు, ఎస్‌డిఎఫ్ నిధుల నుండి ఎమ్మెల్యే గ్రాంట్స్ కింద నాలుగు కోట్ల రూపాయలు ,పట్టణ ప్రగతి పథకం కింద మూడు కోట్ల రూపాయలు లభిస్తాయని తెలిపారు. ఈ నిధులతో పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు ,కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, చెన్నం అశోక్ ,జహంగీర్ ఖాన్, అజయ్, లావణ్య ,శ్రీనివాస్ గౌడ్, పేదిరిపాటి రాణి గౌడ్, స్రవంతి శ్రీకాంత్ రెడ్డి, కొనమొల్ల భారతమ్మ, శ్రీకాంత్ యాదవ్, బండి భాగ్యలక్ష్మి, రేఖ గణేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## తుంకిమెట్ల గ్రామంలో తైబజార్ వేలం



వేలం పాటలో పాల్గొన్న గ్రామ ప్రజలు

**బొంరాస్‌పేట్, మార్చి31, ప్రభాతవార్త :** తైబజార్ వేలంపాటను బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో శుక్రవారం నాడు గ్రామసర్పంచ్ స్వరూపనారాయణ గౌడ్, ఎంపిడిఓ పాండు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వారు మాట్లాడుతూ తుంకమెట్ల గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే కూరగాయల వారంతపు సంతకు వేలంపాట నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేలంపాటలో 20మంది పాల్గొనగా అందులో అత్యధికంగా 1లక్ష 50వేల రూపాయలకు అదే గ్రామానికి చెందిన మద్దూర్ రాజు గెలుచుకున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఎంపిటీసి తిరుపతయ్య, ఉపసర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు, యువకులు మల్లేష్‌గౌడ్, జలీల్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## తపస్ మండల నూతన కమిటీ ఎన్నిక

**బొంరాస్‌పేట్, మార్చి31, ప్రభాతవార్త :** తపస్ దౌల్తాబాద్ మండల నూతన కమిటీని తపస్ ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, బొంరాస్‌పేట్ మండల గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్వర్యంలో శుక్రవారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నికను నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. దౌల్తాబాద్ మండల గౌరవ అధ్యక్షులుగా నరసింహ, అధ్యక్షులుగా నాగేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్, మహిళ ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, కోశాధికారిగా కృష్ణరెడ్డి, నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎం ఊషన్న, జిల్లా ఉపాధ్యాక్షులు బాకారం మల్లయ్య, కొడంగల్ అధ్యక్షులు నారాయణ, కోస్గి అధ్యక్షులు అంజిలయ్య, దుద్యాల్ అధ్యక్షులు సిద్దుమల్లేష్, గుండుమాల్ అధ్యక్షులు రవినాయక్, పాల్గొన్నారు.



నూతన ఎన్నికైన కమిటీ సభ్యులు

# బందోబస్తు మధ్య బల్దియా బడ్జెట్ సమావేశం

-ఇలా వచ్చి..అలా వెళ్ళిన చైర్‌పర్సన్ అసమ్మతి వర్గం కౌన్సిలర్లు..
-అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను ఏక గ్రీవంగా ఆమోదించాం..
-రూ.50.39 కోట్లు అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టిన చైర్‌పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల



మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

**వికారాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** పోలీసు బందోబస్తు మధ్య మున్సిపల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ మధ్యనే ఎమ్మెల్యే అసమ్మతి వర్గం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో రచ్చ కావడంతో ముందస్తుగా పోలీసుశాఖ బందోబస్తు చర్యలు చేపట్టింది. చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల రెండున్నర సంవత్సరాల ఒప్పందం మేరకు చైర్మన్ కుర్చీ దిగకపోవడంతో..బడ్జెట్ సమావేశంలో ఏదైన గొడవ జరుగొచ్చని పోలీసు శాఖ భావించింది. కానీ..చైర్‌పర్సన్ అసమ్మతి వర్గం కౌన్సిలర్లు సమావేశానికి ఒక్కసారిగా హాజరై...బడ్జెట్ ఎజెండాను ఆమోదించి తిరిగి సమావేశం నుంచి వెళ్ళిపోయారు. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 2023-24 వార్షిక అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య తిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ హాజరయ్యారు. ఈ సమావేశానికి చైర్‌పర్సన్ అసమ్మతి వర్గం కౌన్సిలర్లను మాత్రమే మున్సిపల్ ఆవరణలోకి పోలీసులు అనుమతించారు. కౌన్సిలర్ కుటుంబ సభ్యులను కార్యాలయం లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో మహిళా కౌన్సిలర్లకు సంబంధించిన వారి కుటుంబ సభ్యులు మున్సిపల్ కార్యాలయ బయటనే సమావేశం జరిగినంత సేపు వేచి ఉన్నారు. మొదటగా చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రూ.50.30 కోట్ల అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టింది. సమావేశానికి హాజరైన కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా బడ్జెట్ ఎజెండాను ఆమోదించారు. ఆమోదం తెలిపిన వెంటనే చైర్‌పర్సన్ అసమ్మతి వర్గం కౌన్సిలర్లు సమావేశం నుంచి బయటికి వెళ్ళిపోయారు. దీంతో చైర్‌పర్సన్ అనుకూల వర్గం కౌన్సిలర్లు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు అంచనా బడ్జెట్‌పై చర్చించుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కిందిస్థాయి వరకు చేరేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కృషి చేయాలనిఅన్నారు. బడ్జెట్ సమావేశం అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల విలేకర్లతో మాట్లాడుతూ...మున్సిపల్ కౌన్సిల్ హాల్లో కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవ తీర్మానంతో 2023-24 సంవత్సరానికి గానురూ.50 కోట్ల 39 లక్షల 32వేల అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ బడ్జెట్‌లో పన్నుల రూపంలో వచ్చేవి రూ.9.54 కోట్లు అంచనా వేయడం జరిగిందని తెలిపారు. నాన్ టాక్సెస్ రూ.9.75 కోట్లు, డిపాజిట్లు, లోన్‌ల రూపంలో వచ్చేవి రూ.90 లక్షలు, గ్రాంట్స్ రూ.30.20 కోట్లు రావచ్చునని అంచనా వేయడం జరిగిందని చైర్ పర్సన్ గారు తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శంషాద్ బేగం, కమిషనర్ శరత్ చంద్ర, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### -పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ ఎజెండాను ఆమోదించాం..

గతంలో చైర్‌పర్సన్ మంజుల అభివృద్ధిని అడ్డుకుంటున్నామని ఆరోపించారని, అందుకే పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వార్షిక బడ్జెట్ ఎజెండాను ఆమోదించినట్లు చైర్‌పర్సన్ అసమ్మతి వర్గం కౌన్సిలర్లు లంక పుష్పలతారెడ్డి, జి.సునీత, ఎం.మంజుల, అనంత్‌రెడ్డి, గోపాల్, నవీన్‌కుమార్, క్రిష్టారెడ్డి లు తెలిపారు. చైర్మన్ కుర్చీ ఒప్పంద విషయం బహిరంగ సహస్యమేనని, వారు మాట తప్పిన పట్టణ ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తాము సమావేశానికి రావడం జరిగిందని చైర్‌పర్సన్ అసమ్మతి వర్గం కౌన్సిలర్లు మీడియాకు తెలిపారు.

# నేను మీ తాండూరు బిడ్డను ... మరో సారి ఆశీర్వదించండి

-ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా..
-పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



కోకట్ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**యాలాల మార్చి 31, ప్రభాతవార్త :** నేను మీ బిడ్డను...ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం..అందుకే నేను రాజకీయాల్లోకి వచ్చాను... తాండూరు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతా.....ఒక్క సారి ఆదరిస్తేనే ఇంతగా అభివృద్ధి చేశా...మరో సారి నన్ను గెలిపిస్తే అభివృద్ధి. సంక్షేమంలో తాండూరును రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు నా శయశక్తులా కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. రానున్న మూడు నెలల్లో గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలకు తీసిపోని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. సిఎం కెసిఆర్ సహాయ సహకారాలతో ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి గాను రూ.50 లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. గతంలో ఒక గ్రామానికి రూ.5లక్షలు రావడం అంటే మహా గొప్పగా చెప్పుకునే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ఒక్కో గ్రామానికి రూ.50 లక్షలు ఏక కాలంలో విడుదల కావడం హర్షనీయమన్నారు. శుక్రవారం యాలాల మండలంలోని బషీర్‌మియాతాండ, బామ్లానాయక్‌తాండ, కోకట్, రాఘవపూర్, విశ్వనాథ్‌పూర్, యాలాల, కమాల్‌పూర్, అథాల్‌పూర్, భానాపూర్ తదితర గ్రామల్లో పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ అభివృద్ధి పనుల శంకు స్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయా గ్రామల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పైలెట్ మాట్లాడుతూ ఎన్నికలు తగ్గర పడుతున్న క్రమంలో కాంగ్రేస్, బిజెపి నాయకులు గ్రామల్లో తిరుగుతూ సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వంపై విషం కక్కుతారని, వారి కల్లబొల్లి మాటలు నమ్మరాదని ఆయన సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే రోల్డ్ మోడల్‌గా నిలిచిందని ఆయన తెలిపారు. ఆయా గ్రామల్లోని ప్రతి వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను పర్యవేక్షించారు. ప్రజలు ఏకరువు పెట్టిన సమస్యలను ఎమ్మెల్యే ఓపికగా విని ప్రతి ఒక్కటీ పరిష్కరిస్తానని ప్రజల్లో భరోసా కల్పించారు. రూ.123కోట్ల నిధులతో తాండూరు నియోజక వర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసి గ్రామాల రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ వర్తించేలా తానే శ్రద్ద చూపుతానని భరోసా ఇచ్చారు. గ్రామాల అభివృద్దితో పాటు వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరినీ అదుకుంటానాని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సర్పంచులు మిత్రునాయక్, బస్వరాజ్, కోకట్ సర్పంచు ప్యాట హంసమ్మ శంకర్‌రెడ్డి, బాలీబాయి, లక్ష్మీదేవి, మధుసూధ్‌రెడ్డి, ఒంగోనిబాయి శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌సాయమ్మ, యూత్ వింగ్ నాయకులు ప్రవీణ్‌కుమార్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ దేవనూర్ మెట్లి ఆశన్న, ఎంపిటిసి మంత్రి వెంకటయ్య ముదిరాజ్, ఎంపిటిసి సభ్యులు పగిడియాల్ రాములుప్రభాకర్, అమర్నాథ్‌రెడ్డి, కోటం రాంచంద్రారెడ్డి, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యఓలు అక్బర్‌బాబా, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, శ్రీనివాస్, రాములు అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి లైన్ క్లియర్

- 3న మున్సిపల్ బడ్జెట్ సమావేశం
- ఎమ్మెల్యే చొరవతో సిడిఎంఏ ఉత్తర్వులు
- కార్మికుల వేతనాలు, పిఆర్‌సి బకాయిల చెల్లింపునకు మార్గం సుగమం

**తాండూరు, మార్చి 31, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాల్టీలో వార్షిక బడ్జెట్‌కు సంబంధించి నెల కొన్న ప్రతిష్టంభన తొలగిపోయింది. గత ఏడిది కాలంగా వార్షిక బడ్జెట్ ఆమోదం లేకపోవడంతో తలెత్తిన ఇబ్బందులను ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువేళ్లారు. తాండూరు మున్సిపాల్టీకి వార్షిక బడ్జెట్‌కు సంబంధించి వెంటనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని పురపాలక శాఖ డైరెక్టర్(సిడిఎంఏ) సత్యనారాయణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మెమో నెంబర్ 4254/ఎంఏ(1)/2023ద్వార పురపాలక శాఖ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గత ఆర్థిక ఏడాది(2022-2023)తో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరం(2023-2024)కు సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ మెమో మేరకు వెంటనే తాండూరు మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని పేర్కొంటూ ఉత్తర్వులు 542234/2023 జారీ చేశారు. జిల్లా కలెక్టర్, తాండూరు మున్సిపల్ కమిషనర్ వెంటనే బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. డిసిఎంఏ ఆదేశాలతో ఏప్రిల్ 3న మున్సిపల్ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చొరవతో గత ఏడది బడ్జెట్‌తో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆమోదంకు ఏప్రిల్ 3న ప్రత్యేక సమావేశంను నిర్వహించనున్నారు.

వార్షిక బడ్జెట్ ఆమోదం తరువాత కార్మికుల వేతనాల చెల్లింపు, పిఆర్‌సి బకాయిల చెల్లింపు, అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు, ట్రాక్టర్ల మరమ్మత్తులకు నిధులు, వీధి దీపాలకు నిధులు చేతి పంపుల మరమ్మత్తులకు నిధులు అందుబాటులో ఉంటాయి.

## బాల్య వివాహలను రూపుమాపేందుకు కృషి చేయాలి

-డిప్యూటి తహసిల్దార్ మహేష్



మాట్లాడుతున్న డీటీ మహేష్

**పెద్దేముల్, మార్చి 31, ప్రభాతవార్త:** బాల్య వివాహలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని డిప్యూటి తహసిల్దార్ మహేష్ అన్నారు. డిప్యూటి తహసిల్దార్ మహేష్ అధ్యక్షతన, 1098 చైల్డ్‌లైన్ ప్రతినిధి నర్సిములు గౌడ్ అధ్వర్యంలో శుక్రవారం పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ మహేష్ మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన, బాల కార్మీక వ్యవస్థ, బడిబయట ఉన్న పిల్లలను బడికి పంపించడం, వేధింపులు తదితర విషయాలను అరికట్టడానికి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మీకులు, విఆర్ఏలు చొరవ చూపాలని అన్నారు. కిషోరా బాలికలు ఏయే తరగతి చదువు తున్నారో తెలుసుకొని, ఎవరైన బాల్య వివాహలు చేస్తున్నారని సమాచారం అందితే వీసీపిసి టీం ద్వారా వారి ఇంటికి వెళ్ళి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహల రహిత మండలంగా పెద్దేముల్ మండలంను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చైల్డ్ లైన్ ప్రతినిధి నర్సిములు గౌడ్ మాట్లాడుతూ మండలంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి 62 కేసులు వచ్చాయని, అందులో బాల్య వివాహలు, వేధింపులు, డ్రాపౌట్, బాల కార్మీకులుగా ఉన్నారని, వీరి నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మయ్య, యంపిఓ సుష్మ, ఆర్ఐ రాజురెడ్డి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సంతోష్‌రెడ్డి, సంగమేశ్వర్ వార్డెన్, ఏపిఓ లక్ష్మి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు రాణి, మీనాక్షి, చైల్డ్‌లైన్ ప్రతినిధి హన్మంతు రెడ్డి, యంఆర్‌సి క్రిష్ణ, సీసీలు సత్యనారాయణ, జే.లక్ష్మన్ పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం బడా వ్యాపార సంస్థలకు వత్తాసు పలుకుతుంది

-రాహూల్ గాంధీపై మోడీ సర్కార్ కక్ష్య సాధింపులకు పాల్పడుతుంది
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహరెడ్డి

**చేవెళ్ల, మార్చి 31, ప్రభాతవార్త** బిజెపి ప్రభుత్వం దేశంలోని బడా వ్యాపారస్తులకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను దోచి పెడుతుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహరెడ్డి విమర్శించారు. శుక్రవారం గాందీభవన్‌లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంను సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహరెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహూల్ గాంధీని బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎంపి పదవికి అనర్హత వేటు చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం తీరుపై తీవ్రంగా నిరసన వ్యక్తం చేయాలన్నారు. మోడీ స్నేహితులైన అదాని కంపనీకి 20,000 కోట్ల రూపాయలు ఏలా వేల్లాయన్నారు. మోడీ పాలనను పార్లమెంట్‌లో నిలదీసినందుకు రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నమోదు చేసి ప్రతిపక్ష నాయకులను అనచివెస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలు, జర్నలిస్టులపై ఈడీ, సిబిఐ తప్పుడు కేసులు దాడులు చేపట్టి భయబ్రాంతులకు గురిచేస్తుందన్నారు. గతంలో బ్రిటిస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ, పండిత్ జవహర్‌లాల్‌నేహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లాబాయ్ పటేల్, మౌలానా అజాద్‌లను దేశద్రోహం కింద జైలు శిక్షలను విదించారని, కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య విజయం సాధించిందని, ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం మోడీ పిఎంగా భాధ్యతలు తీసుకున్న తరువాత రాహూల్ గాంధీపై తప్పుడు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, కాని చివరికి కాంగ్రేస్ పార్టీ విజయలం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధి సంకేపల్లి సుదీర్‌రెడ్డి, పిసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, ఎల్‌బినగర్ నియోజవర్గం ఇంచార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## రైతుల ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి : చెర్మన్ మనోహర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చెర్మన్ మనోహర్‌రెడ్డి

**కుల్కచర్ల, మార్చి 31ప్రభాతవార్త** ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం రైతన్నల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నదని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చెర్మెన్ బయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కులకచ్చర్ల మండల కేంద్రంలో పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం డిసిసిబీ చెర్మేన్ మనోహర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని గతంలో ఎన్నడూ లేని విధంగా కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అనేక మందికి రూ.1కోటి వరకు రుణాలు అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు బంగారంపై 1663 మందికి రూ.11కోట్ల60లక్షలు, స్వల్పకాలిక రరుణాలు 1332 మందికి గాను రూ.1కోటి61లక్షలు, ధీర్ఘకాలిక రుణాలు 789 మందికిగాను రూ.24కోట్ల26లక్షలు, సేవింగ్ అకౌంట్స్‌లో 914 మందికి రూ.20లక్షల96వేలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ 164 మందికి రూ.39లక్షల 56వేలు, స్వయం ఉపాధి కోసం 65 మందికి రూ.18లక్షల50వేల రుణాలు అందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు సభయల వాటాధనం రూ.2కోట్ల80లక్షలు పీఏసీఎస్ ద్వారా లబ్ది పొందారని గుర్తు చేశారు. మరో రూ.500 కోట్ల రుణాలు అదనంగా అందించేందుకు సిద్దంగా ఉన్నట్లు చెర్మేన్ పేర్కొన్నారు. రైతులతో పాటు చిరు వ్యాపారులకు కూడ రుణాలు అంజేయడం జరుగుతుందని వెల్లడించారు. రైతుల సహకారంతో ధాన్యం నిల్వల గిడ్డంగులు, రైస్ మిల్లు ఏర్పాటు చేశామన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేకంగా రుణాలు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. పీఏసీఎస్‌లో సభ్యత్వం ఉన్న రైతులు మరణిస్తే తక్షణ సహాయం కింద రూ.9వేలు అందజేస్తున్నామన్నారు. జిల్లాలోనే మెట్టమొదటి సారిగా అన్‌లైన్ సిస్టం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పీఏసీఎస్‌లో ఉన్న ఉదో్యగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. పీఏసీఎస్‌లో శాశ్వత సభ్యత్వం ఉన్న రైతులకు చిరు కానుకగా గోడ గడియారాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యహర్చిందర్, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, పీఏసీఎస్ వైస్‌చెర్మేన్ నాగరాజుయాదవ్, స్దానిక సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, చౌడాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చెర్మేన్ సత్తినేని సుధాకర్‌రెడ్డి, గందెరాజప్ప, మాలె, క్రిష్ణయ్యగౌడ్, మొగులయ్య, పీఏసీఎస్ సీఈఓ బక్కారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రాంలాల్, జోగు వెంకటయ్యగౌడ్, తులసీరాం, పీఏసీఎస్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సారా తయారు చేసిన, విక్రయించినా చర్యలు తప్పవు

-తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి



తహసిల్దార్ ముందు బైండోవర్ చేస్తున్న దృశ్యం

**పెద్దేముల్, మార్చి 31, ప్రభాతవార్త:** సారా తయారు చేసిన, విక్రయించిన చర్యలు తప్పవని తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్ఐ చంద్రకాంత్ నేతృత్వంలో కానిస్టేబుల్లు రమేష్, భీమయ్య, రాజేందర్‌లు దాడులు నిర్వహించగా పెద్దేముల్ మండలంలోని పాషపూర్ గ్రామానికి చెందిన లక్ష్మన్, చవాన్ అశోక్, కమిలిబాయి, రవి, తట్టెపల్లికి చెందిన రామ్‌జీ వద్ద సారా, బెల్లం ఊట లభించాయి. ఈ మేరకు శుక్రవారం వారిని ఎక్సైజ్ కానిస్టేబుల్లు భీమయ్య, మహేష్‌లు తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ సారా తయారుచేసిన, విక్రయించిన కేసునమోదు చేసి జరిమానాతో పాటు జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

## పెద్దేముల్‌లో తైబజార్, వాటర్ ఫిల్టర్ వేలం



పంచాయతీ ఆవరణంలో వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దేముల్, మార్చి 31, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ద్యావరి విజయమ్మ అధ్వర్యంలో శుక్రవారం తైబజార్, వాటర్ పిల్టర్ వేలం పాట నిర్వహించారు. తై బజార్ వేలంలో 5 గురు పాల్గొనగా పడగల్ల రాములు రూ.78,500లకు దక్కించుకున్నారు. వాటర్ ఫిల్టర్ వేలంలో 15 మంది పాల్గొనగా బోయిని వెంకటయ్య రూ.1,17,100లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్యావరి విజయమ్మ మాట్లాడుతూ వేలంలో కైవసం చేసుకున్న సభ్యులు రెండు దపాలుగా డబ్బులు చెల్లించాలని అన్నారు. తై బజార్ టోకెన్ రూ.15, వాటర్ ప్లాంట్ వద్ద రూ.7, ఇంటి వద్ద వేసే బాటిల్‌కు రూ.15 చొప్పున చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్, పంచాయతీ సభ్యులు డివై అరవింద్, ఫయాజ్, మల్లేశం, బాలమణి, సత్తార్, కారోబార్ నర్సిరెడ్డి, గ్రామస్థులు యాదయ్య, అశోక్, శ్రీనివాస్, వెంకట్, రాజు, ప్రభు, బిచ్చయ్య, బాల్‌రాజ్, రంగయ్య, సాయులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి కమిటీని రద్దు చేయాలి

- నూతన కమిటీని ఏర్పాటు చేయాలని బీఎస్పీ ఆందోళన



దీక్షలో పాల్గొన్న బిఎస్పీ నాయకులు

**శంషాబాద్ మార్చి31, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులందరికి నూతన కమిటీ ఏర్పాటు చేసిన తర్వాతనే గ్రూప్ వన్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షుడు రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.లింగం మాట్లాడుతూ...ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న జనార్ధన్ రెడ్డిని సభ్యులను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని యుద్ధ ప్రాతిపదికన వీరిపై చర్యలు తీసుకొని నూతన కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఏర్పాటు చేసిన తర్వాతనే గ్రూప్ వన్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేయాలని రాచమల్ల జయసింహ డిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్ ఆర్య మహేష్ ,మల్లేష్, రాజు, మహేంద్ర వర్మ, సాయికృష్ణ, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అప్పరెడ్డి గూడ రేషన్ డీలర్ మృతి

**మొయినాబాద్, మార్చి 31, ప్రభాతవార్త :** అనారోగ్యంతో ఓ రేషన్ డీలర్ మృత్తి చెందాడు, మొయినాబాద్ మండలంలోని అప్పరెడ్డి గూడ గ్రామానికి చెందిన కావలి నరసింహులు (55) అనారోగ్యం కారణంగా నగరంలోని ఒ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పోందుతు మరణించాడు, చికిత్స నిమిత్తం దాదాపు 20 లక్షల రూపాయలు కర్చుచేసినా దేవుడు కరణించలేదు, నర్సింహులు బ్రతకలేదు, కరోనాతో నర్సింహులు భార్య మృతి చెందింది, వారికి సంతానంగా ముగ్గురు పిల్లలు ఉన్నారు, ఎవరికి ఇంకా వివాహం కాలేదు, కోవిడ్‌తో భార్య మరణం, తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉండి లక్షలు కర్చుచేసినా ప్రయోజనం లేకుండా పోయింది, దినితో వారి కుటుంబం అప్పుల కుప్పగా మారింది, తల్లి, దండ్రులు లేకపోవడంతో పిల్లలు గూడుచెదిరిన పక్షుల మిగిలిపోయారు, ఏ దిక్కులేక అనాథల్లా వారు మిగిలిపోయారు, తల్లి, దండ్రులు లేకుండా వారిని చూసి గ్రామస్థులంతా అయ్యోపాపం అంటు కనీరు మున్నీరయ్యారు, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, గ్రామస్థులు, వారి బంధువులు ప్రభుత్వానికి విజ్ఞాప్తి చేస్తున్నారు, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు, ప్రభుత్వం ఏ విధంగా నైనా వారికి అండగా ఉండాలని కోరుతున్నారు.